జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
శుక్రవారం14-6-2024
పేజీలు :8



**'మిషన్ భగీరథ'పై కొనసాగుతున్న సర్వే**
**పదిరోజుల పాటు ఇంటింటా నిర్వహణ**
**పథకం అమలు తీరుపై ఆరా తీస్తున్న సిబ్బంది**
**11 అంశాలపై క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ**
**ఎప్పటికప్పుడు ప్రత్యేక యాప్‌లో నమోదు**
**తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం**
**జిల్లాలో 1.34 లక్షల నల్లా కనెక్షన్లు**



# తాగునీరు అందుతోందా?

జఫర్‌గడ్, జూన్ 12: గత ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో ఈ పథకం కింద ట్యాంకులను నిర్మించి పైపులైన్లు వేసి ఇంటింటా నల్లాలను ఏర్పాటు చేసింది. ఒక్కో మనిషికి కనీసం వంద లీటర్ల నీటిని అందించేందుకు ప్రణాళికలు తయారు చేసింది. కానీ, ఈ పథకం అమలులో క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు వస్తున్నాయి. అనేక చోట్ల నల్లాలను అమర్చలేదు. కొన్ని ప్రాంతాల్లో గ్రామానికి దూరంగా ట్యాంకులను నిర్మించి నివాసాలకు పైపులైన్లు వేయకుండా వదిలేశా రు. పాత పైపులైన్ల ద్వారానే తాగునీరు సరఫరా చేస్తు న్నారు. పైపులైన్ల లీకేజీలు అధికంగా ఉన్నా యి. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో వందశాతం ఇళ్లకు తాగునీరు సరఫరా చేస్తున్నామని గత ప్రభుత్వం ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు. జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్రానికి రావాల్సిన ని?ధులను నిలిపివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకంపై పూర్తి వివరాలను సేకరించి తద్వారా కేంద్రం నుంచి నిధులను రాబట్టుకోవాలనే ఉద్దేశంతో సమగ్ర సర్వేకు పూనుకుంది. ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 10వ తేదీ నుంచి సర్వే ప్రారంభమైంది. పది రోజు ల పాటు నిర్వహించే ఈ ప్రక్రియ కలెక్టర్ నేతృత్వంలో కొనసాగుతోంది. అనంతరం తుది నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో 281 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 1,34,971 నల్లా కనెక్షన్లు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఇంటింటి సర్వేకు గాను ఎంపిక చేసిన సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. గ్రామస్థాయిలో కార్యదర్శి నేతృత్వంలో జరిగే ఈ సర్వేలో భాగంగా అంగన్‌వాడి టీచర్లు, మహి ళా సంఘాల సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారు. భగీరథ నీటి సరఫరాకు నల్లా కనెక్షన్ ఉందా? నీళ్లు సక్రమంగా వస్తున్నాయా? పైపులైన్ల లీకేజీలు ఉన్నాయా? శుద్ధమైన నీరు అందుతోందా? నల్లా పని చేస్తోందా? నీళ్లు ఎన్ని రోజులకు వస్తున్నాయి? కుటుంబ సభ్యులకు సరిపోతున్నాయా? వంటి 11 అం శాలపై వివరాలు సేకరిస్తున్నారు. అదేవిధంగా కుటుం బ యజమాని పేరు, చిరునామా, మొబైల్ నంబరు, ఆధార్, ఇంటి నంబరు తీసుకుంటున్నారు. కుటుంబ యజమానితో కలిసి ఇంటి ఫోటో, నల్లా ఫొటోను తీసుకుని ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ల్లాకు మల్లన్న సాగర్, ధర్మసాగర్‌లోని రెండు మి షన్ భగీరథ గ్రిడ్‌ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో మిషన్ భగీరథ పథకం ద్వారా 1.34,971 నల్లా కనెక్షన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అయితే నాసిరకమైన పైపు ల వల్ల లీకేజీలు ఏర్పడడం, కొన్ని చోట్ల గ్రామాలకు దూరంగా ట్యాంకులను నిర్మించడం, పైపులైన్లను సక్రమంగా వేయకపోవడం వంటి సమస్యల మూలంగా ప్రజలకు భగీరథ నీరు ఆశించిన స్థాయిలో అందడం లే దు. పలు గ్రామాల్లో పాత నల్లాల ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారు.



## డిప్యూటీ సీఎంను అభినందించిన టి ఎన్ జి ఓ డిఆర్ డిఏ , సెర్ఫ్ - ఐ కె పి ఉద్యోగ సంఘాల నాయకులు.

**ఖమ్మం జూన్ 13 ప్రజాజ్యోతి.:**మ్మం నగరం ఉప ముఖ్యమంత్రి ఫైనాన్స్ ఎనర్జీ ప్లానింగ్ శాఖా మాత్యులు బట్టి విక్రమార్క మల్లు కు ఖమ్మం క్యాంప్ ఆఫీసులో వారి పెయింటింగ్ ఫోటో మెమెంటో ను టి ఎన్ జి ఓ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు హెల్త్ సూపర్వైజర్ జమ్మి జైపాల్ , డిఆర్ డిఎ సేర్ఫ్ ఐకేపీ ఉద్యోగ సంగ జిల్లా అధ్యక్షులు పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , ఖమ్మం అదనపు డిఆర్ డిఓ ,ఎండి నూరుద్దీన్ , ఎస్టీఫ్ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు , టి ఎన్ జి ఓ జెడ్పీ ఉద్యోగ సంగ డి ఆర్ డి ఎ ఐడిఓసి అద్యక్షులు ఏం రాజేష్ , రిషి గ్లోబల్ ఇనిస్టిట్యూట్ మేనేజర్ వరికుటి మోహన్ , సీనియర్ రిపోర్టర్ ఉళ్ళోజీ రమేష్ , వేంపల్లి విష్ణు , ఎస్ కె. నాగుల్ మీరా , నవీన్ , నాగార్జున తదితరులు మెమెంటోను బహుకరించటం జరిగినది .

# ఉసిరికాయలపల్లిలో ఘనంగా గంగమ్మ బోనాల వేడుక.

**పోతురాజు వేషధారణతో ప్రత్యేక ఆకర్షణ.**

**కారేపల్లి,జూన్ 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయపల్లిలోగల కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన గంగమ్మ తల్లికి గురువారం యాదవ సంఘం సభ్యులు ఘనంగా బోనాలు సమర్పించారు.పూజారి కొత్తలంక కైలాష్ శర్మ ఆధ్వర్యంలో ఈ విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. గంగమ్మ తల్లికి భారీ ఎత్తున మహిళలు బోనాలు సమర్పించి,తమ మొక్కులను తీర్చుకున్నారు.భాజా భజంత్రీలతో గజ్జెల్లాగులతో, పోతురాజు వేషధారణతో జాల సాంబ యాదవ్ బోనాల సమర్పణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ..సకాలంలో వరుసుడు కరుణించి,పాడి పంటలు సమృద్ధిగా పండి,పిల్లా,పెద్ద,జనమంతా సంతోషాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నామని అన్నారు.తొలకరి వర్షాలతో ప్రారంభమయ్యే ఈ మాసంలో విగ్రహ దేవతలను ఆరాధించడం యాదవుల సంప్రదాయమని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జాల సాంబయాదవ్



(పోతురాజు),గడ్డం వెంకటేశ్వర్లు,రెడ్డబోయిన తిరుపతిరావు,దాసరి మల్లయ్య,రెడ్డబోయిన వెంకటేశ్వర్లు,మండల వెంకన్న,కొమ్ము వెంకన్న,గడ్డం పెద్ద బక్కయ్య,పచ్చిపాల సైదులు,పచ్చిపాల తిరుపతిరావు,రెడ్డి బోయిన రవి,రాచబండి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటలక్ష్మిని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలి..

**గౌడ యువజన సంఘం అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్ ..**



**తల్లాడ, జూన్ 13 (ప్రజా జ్యోతి న్యూస్):** దమ్మపేట మండలంలోని నాగుపల్లి గ్రామానికి చెందిన బుర్ర తిరుపతమ్మ గత కొంతకాలం క్రితం చెట్టుపై నుండి కింద పడి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్ గురువారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. తిరుపతమ్మ కూతురు వెంకటలక్ష్మి వికలాంగురాలు కావడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు జారే అది నారాయణ ఆ కుటుంబానికి జీవనోపాధి కల్పించాలని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి పాప అనేక అవస్థలు పడుతుందని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు గౌడ సంఘ నాయకులు ఉన్నారు.

## పెనుబల్లి మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్ పర్యటన

**పెనుబల్లి, జూన్13(ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి, వియ్యం బంజర, టేకులపల్లి గ్రామాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లంకపల్లి గ్రామం లంకపల్లి మండల పరిషత్, వి.యం బంజర్ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, టేకులపల్లి మోడల్ స్కూల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పాఠ్య పుస్తకాలు మరియు స్కూల్ యూనిఫామ్స్ అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్ర లోనే స్కూల్స్ తెరిచిన మొదటి రోజే పుస్తకాలు, యూనిఫామ్స్ మొత్తం ఒకటే సారి అందించిన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నారు. వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని మంచి భవిష్యత్ లో ఉండాలి అని చిన్నారులను ఆశీర్వదించారు.

## సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పై కక్ష గట్టి దాడి చేసిన దుండగులు

**తిరుమలాయపాలెం, జూన్ 13, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామానికి చెందిన సిపిఐ మండల పార్టీ నాయకుడు బత్తుల రాధాకృష్ణ కొక్కిరేణి గ్రామానికి చెందిన ఓ ఫంక్షన్ కి వెళ్లడంతో గతంలో ఓ భూ పంచాయితీలో పెద్ద మనిషిగా ఉండి తప్పులేని వారిపై న్యాయం చేసినందుకు కక్షగట్టి మద్యం మత్తులో కొక్కిరేణి గ్రామానికి చెందిన వ్యక్తులు గుంతేటి రాము, గుంతేటి కృష్ణ, గుంతేటి వెంకటేశ్వర్లు లు రాధాకృష్ణపై ఇనుప రాడ్లతో తో కొట్టి హత మార్చడానికి ప్రయత్నించారని, పక్కనే ఉన్న కొందరు ఘర్షణ జరగకుండా ఆపడంతో రాధాకృష్ణ ఇంటికి వెళ్ళిపోయాడు. అనంతరం వారు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వచ్చి రాధాకృష్ణ ఇంట్లో చరబడి అతనిని పిడుగుద్దులు గుద్ది కర్రలతో, ఇనప రాడ్లతో దాడి చేయడంతో ఆపడానికి వచ్చిన రాంబాబు పై దాడి చేసి గాయపరిచారని బాధితుడు బత్తుల రాధాకృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అతి ప్రాచీనమైన మర్రి బావి ని శుభ్రపరచాలని 25వ డివిజన్ ప్రజల ఆందోళన




**ఖమ్మం జూన్ 13 ప్రజాజ్యోతి:** 25వ డివిజన్ కుమారి బజార్ మరి చెట్టు సెంటర్ నందు ఉన్న అతి ప్రాచినమైన మర్రి బావి లో చెత్త చెదారము పేరకపోయి మురికి కంపుతో అతి దుర్గంధ వాసన రావడంతో చుట్టుపక్కల నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతూ అనారోగ్యం పాలవుతున్నారని అలాగే దోమల బెడద ఎక్కువగా ఉందని పాలకులకు ఎన్నిసార్లు విన్నవించిన ఇప్పటి వరకు శుభ్రం చెయ్యకపోగా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసి ఆందోళనకు దిగారు . ఆ ప్రాంతంలో నివసించే ఒక వ్యక్తికి ఇటీవలే దోమ కుట్టి బోధకాలు వచ్చిందని , పోయిన సంవత్సరం వానాకాలంలో డెంగ్యూ , మలేరియా వ్యాధులతో అనేక ఇబ్బందులు పడ్డారని తెలియపరిచారు . మళ్లీ మళ్లీ పునరుద్ధం కాకుండా శు భ్రపరచాలని మున్సిపాలిటీ అధికారులను వేడుకున్నారు .



## సరస్వతి మాత విగ్రహ ఆవిష్కరణ.

**విద్యార్థి వినయ్ కుమార్ కి ఎంఈఓ అభినందనలు.**

**కారేపల్లి,జూన్ 13,ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గాంధీనగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సరస్వతి మాత విగ్రహాన్ని మండల ఎంఈఓ ఎం.జయరాజు ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, వెంకటేశ్వర్ల దంపతుల కుమారుడు రాహుల్ కుమార్తె సుష్మ సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో సరస్వతి మాత విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినంద నీయ మన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణలో రాగానే సరస్వతి మాతాకు పూజలు చేసి పాఠశాలల్లోనే తరగతి గదులలకు వెళ్లి ప్రశాంతంగా చదువుకునేలా ఉన్నాయన్నారు.ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో 9.8 జిపితో మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థి జి. వినయ్ కుమార్ ని ఎంఈఓ, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నామ, మాణిక్యారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, వేణు మాధవరావు, పాఠశాల సిబ్బంది పద్మ, జ్యోతి, ప్రేమ్ సాగర్,రమేష్, వీరభద్రం, విజయ,శ్రీవాణి, విజో. జయసుధ, తదితరులు పాల్గన్నారు.


## సాయిబాబా ఆలయానికి మైక్ బహుకరణ.

**కారేపల్లి, జూన్ 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల సాయిబాబా ఆలయానికి గురువారం స్థానిక వ్యాపారవేత్త చిరునోముల మాధవ్ మైక్ సెట్ సామాగ్రిని బహుకరించారు.సాయిబాబా ఆలయంలో ప్రస్తుతం ఉన్న మైక్ సెట్ కు అదనంగా ఏర్పాటు చేసేందుకు 5వేల రూపాయల విలువైన మైక్ సెట్ సామాగ్రిని ఆలయ అర్చకులు నాగసాయి శర్మ మాధవ్ ను అందించారు. ఈ సందర్భంగా మాధవ్ ను ఆలయ కమిటీ, భక్త మండలి అభినందించింది.అలాగే ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని సాయిబాబా భక్తమండలి విజ్ఞప్తి చేసింది



## పెళ్లి కార్డు పై హీరో పవన్ కళ్యాణ్ ఫోటో

### అభిమానాన్ని చాటుకున్న యువకుడు




**ముదిగొండ జూన్ 13(ప్రజా జ్యోతి) :** ముదిగొండ మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ కుటుంబరావు అనే వ్యక్తి హీరో పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు. ఈనెల 18న కుటుంబరావు పెళ్లి ఉండగా తన పెళ్లి పత్రికపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటో మరియు జనసేన గుర్తుని ముద్రించి తన అభిమానాన్ని చాటుకున్నాడు.. అంతే కాకుండా ముదిగొండ మండల జనసేన కో ఆర్డినేటర్ గా జొన్నలగడ్డ కుటుంబరావు పని చేస్తూ పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఎన్నో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఎవరికి రక్తం కావాలన్నా నిత్యం అందుబాటులో ఉంటూ ఇప్పటికీ పదిహేను సార్లకి పైగా రక్త దానం చేసినట్లు తెలిపారు.అయితే ప్రస్తుతం జిల్లాలో మరియు సోషల్ మీడియా లో ఈ పెళ్లి కార్డు వైరల్ గా మారింది.

## వ్యవసాయ బావిలో పడి యువ రైతు దుర్మరణం.



**ముదిగొండ జూన్ 13(ప్రజా జ్యోతి) :** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి యువ రైతు దుర్మరణం చెందిన ఘటన మండలపరిధిలో చిరుమర్రి గ్రామంలో గురువారం జరిగింది.స్థానికుల కథనం ప్రకారం చిరుమర్రి గ్రామానికి చెందిన గాలి హనుమంతరావు(38) వ్యవసాయ పనుల నిమిత్తం తన కుమారుడుతో తన పొలానికి వెళ్లాడు.చేలో పనులు చేసుకుంటూ ఉండగా దాహం కావడంతో పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి మంచినీళ్ల కోసం దిగారు.నీళ్లు తాగుతుండగా హనుమంతరావుకు ఫిట్స్ రావటంతో తన కుమారుడు వయసు చిన్నది కావటంతో తండ్రి చెయ్యి పట్టుకొని ఆపలేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలోకి జారి మృతి చెందాడు. మృతుడు హనుమంతరావుకు భార్య, కుమారుడుతో పాటు, కుమార్తె ఉన్నది. గ్రామంలో మృతుడు హనుమంతరావు అందరితో కలివిడిగా ఉంటూ అకాల దుర్మరణం చెందటంతో భార్య,పిల్లలు శోకంతో విలపిస్తున్నారు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కరేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

**చైర్మన్ తురక నారాయణ.**



**కారేపల్లి,జూన్ 13,ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో కొలువై ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజులపాటు ఘనంగా జరగనున్నయని గురువారం పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ దొరక నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడు వసంతాలు పూర్తి చేసుకొని ఎనిమిదో వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మూడు రోజులపాటు (శుక్రవారం,శనివారం, ఆదివారం)అత్యంత వైభవంగా వార్షికోత్సవాలు జరుగనున్నవి.శు క్రవారం ఉదయం దేవాలయంలో మామిడి తోరణాల అలంకరణతో ప్రారంభమే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వాచనం, రక్షాబంధనం, దీక్షాధారణ, అభిషేకం, కుంకు మపూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, హెూమం, తీర్ధప్రసాద వినియోగం వంటి కార్యక్రమాల అనంతరం15 తారీకు మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం, 16న సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ పెద్దమ్మతల్లి గ్రామ సేవ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి,అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తురక రాంబాబు, పాసిని నాగేశ్వరరావు, ఉపేందర్, మైపా నరసింహ, కతిమాల శ్రీనివాసరావు, వెన్ను శీను, శ్రీనివాసరెడ్డి, కొమ్ము లలిత, ఎర్ర నరసింహారావు, రావూరి యాకయ్య, బానోతు రాములు, టం టం శీను, తాళ్లూరి చంద్రయ్య, గడ్డం కోటి, తుపాకుల దరుగులు, నాగ వెల్లి ప్రభాకర్, సంగు నాగయ్య, తదితరులు, పోతు నరసయ్య, దొరక కోటేశ్వరావు, పేరుని వెంకటేశ్వర్లు, తాళ్లూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి ఖమ్మంలో ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలి.



**పెండింగ్ లో ఉన్న ట్రై కార్ రుణాలు వెంటనే విడుదల చేయాలి.**

**గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.**

**తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**బోనకల్, జూన్ 13, ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా గిరిజనుల సమగ్ర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖమ్మం లో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న ట్రై కార్ రుణాలను విడుదల చేసి లబ్ధిదారులకు సాయపడాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలో రావినూతల తండాలో జరిగిన గిరిజన సంఘం గ్రామ మహాసభలో భూక్యా వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక ప్రభుత్వాలు మారిన గిరిజన జీవన విధానంలో మార్పు రాలేదని, రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోయిందని, గిరిజనుల్లో పేదరికం దరిద్రం పెరగటానికి ప్రభుత్వాలే కారణమని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అములకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గిరిజన నివాస గ్రామాలు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అంతర్గత రోడ్లు డ్రైనేజ్ సమస్య లేకుండా అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న వైరాలో జరుగు గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ, సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం గ్రామ నూతన కమిటీని 12 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బానోతు నాగేశ్వరరావు, రావూరి వెంకటేశ్వర్లు, ఎన్నికైనారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావినుతల మాజీ సర్పంచ్ గుగులోత్ పంతు నాయక్, మండల కార్యదర్శి అజ్మీర గోపీనాయక్,గుగులోత్ నరేష్ నాయక్,ఎ.మోతిలాల్ నాయక్,తండా నాయకులు ధరావత్ కృష్ణ నాయక్,గుగులోత్ సైదులు నాయక్, ధరావత్ నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎరువులు విత్తనాలు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇవ్వాలని వినతి

**కల్లూరు జూన్ 13(ప్రజా జ్యోతి):** ఎరువులు,విత్తనాలు,పురుగు మందులు,వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై రైతాంగానికి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కల్లూరు తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కల్లూరు మండల కమిటీ కార్యదర్శి కే పుల్లారావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 20 రోజులు కావస్తున్నది.రైతాంగానికి సకాలంలో అన్ని రకాల ఎరువులు,విత్తనాలు, పురుగుమందులు సబ్సిడీపై ఇవ్వాలని,మినీ ట్రాక్టర్స్ ఇతర వ్యవసాయ పనిముట్లు ఎస్సీ ఎస్టీ చిన్న కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని,ఇతర వర్గాల రైతులకు 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని,రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయాలని,గత సంవత్సరం 2023లో పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తానని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది. వెంటనే రైతంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆవుకు వెంకన్న, మండల నాయకులు జె మాల్యాద్రి,జె పరిమళ,ఏ సరోజిని,కల్లూరు టౌన్ కార్యదర్శి ఎన్ మంగన్న తదితరులు పాల్గొన్నారు.